పీలేరు రైల్వే స్టేషన్‌లో

డ్రోన్ నిఘాపై సిబ్బందికి శిక్షణ

గుంటూరు, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): రైల్వే పరిధిలో భద్రతా నిఘాను మరింత పటిష్టం చేసేందుకు పీలేరు రైల్వే స్టేషన్‌లో గురువారం డ్రోన్ ఫ్లైట్ ప్రదర్శనతో పాటు ఆర్‌పీఎఫ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుంతకల్ డివిజన్ ఆర్‌పీఎఫ్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆకాష్ కుమార్ జైస్వాల్, రేణిగుంట అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ రాజగోపాల రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రవి శంకర్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డ్రోన్ ఆధారిత వైమానిక నిఘా, అనుమానాస్పద కదలికల గుర్తింపు, అత్యవసర పరిస్థితుల్లో డ్రోన్ వినియోగం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పాకాల ఆర్‌పీఎఫ్ ఎస్ఐ రాంబాబు డ్రోన్ నిర్వహణ, ఆపరేషన్‌పై ప్రాయోగిక శిక్షణ అందించారు. హెడ్ కానిస్టేబుల్, డ్రోన్ పైలట్ నారాయణ డ్రోన్‌ను ఎగురవేసి దాని పనితీరు, సామర్థ్యాలను ప్రత్యక్షంగా వివరించారు. 4 కి.మీ. పరిధిలో నిఘా: సుమారు 4 కిలోమీటర్ల పరిధిలో నిఘా నిర్వహించగల డ్రోన్‌తో రైల్వే ట్రాక్‌లు, స్టేషన్ పరిసరాలు, సర్క్యులేటింగ్ ఏరియా, సున్నిత ప్రాంతాలపై వైమానిక పర్యవేక్షణ చేపట్టవచ్చని అధికారులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, నేరస్తుల సంచారం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఇతర అక్రమ కార్యకలాపాలను గుర్తించి సకాలంలో చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో ఇప్పటికే డ్రోన్ నిఘా వ్యవస్థలను వినియోగిస్తున్నామని, దశలవారీగా మరిన్ని స్టేషన్లకు ఈ సాంకేతికతను విస్తరించనున్నట్లు ఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. రైల్వే పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే ఆర్‌పీఎఫ్‌కు సమాచారం అందించి భద్రతకు సహకరించాలని ప్రయాణికులు, ప్రజలను కోరారు.

వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఉట్టికొట్టిన యువకులు

అబ్బురపరిచిన చిన్ని శ్రీకృష్ణులు

శంఖవరం, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): కాకినాడ జిల్లాలో వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శ్రీ వేణుమాధవ స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేళంగి నూకరాజు ఆధ్వర్యంలో ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామివారి నూతన పట్టు వస్త్రాలు వివిధ జాతుల పుష్పమాలలతో అలంకరించడంతో స్వామి వారు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఆశీనులను చేసి వివిధ రకాల పుష్పాలతో స్వామికి పూజలను నిర్వహించారు. పురోహితులు వేమకోటి త్రినాథ్ శర్మ,

సత్యనారాయణశర్మలు వేదమంత్రోచ్ఛారణల మధ్య విగ్నేశ్వర పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, మండపారాధన, నవగ్రహారాధన, గ్రామస్తులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే కత్తిపూడి ఆర్కే నగర్ యాదవ్ వీధిలోని శ్రీ కృష్ణాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. వీధుల్లో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. ఊరేగింపు పొడవూ భక్తులు మంగళహారతులు పడుతూ, కోలాటాలు, భజనల నడుమ స్వామి వారికి ఘన నీరాజనాలు అర్పించారు. భక్తజనుల గోవింద నామ స్మరణలతో, కృష్ణుడి భజనలతో కత్తిపూడి వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. స్థానిక శ్రీకృష్ణాలయ ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ఉట్టి కొట్టుడు కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టిని కొట్టేందుకు పోటీ పడ్డారు. ఈ పోటీలో ఆద్యంతం ప్రతిభ చూపి ఉట్టి కొట్టిన విజేత గింజాల స్వామికి శ్రీ కృష్ణాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్.ఎస్.ఆర్. శ్రీ కృష్ణ భగవానుని అందమైన చిత్రపటాన్ని బహుకరించారు. విజేతను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సాంప్రదాయ క్రీడలను, సంస్కృతిని కాపాడుకోవడంలో యువత ముందుకు రావడం అభినదనీయం అన్నారు. అనంతరం భక్తులు అందరికీ ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డపు నూకరాజు, ఐతు రాజబాబు, ఇసరపు హరీష్, ఉప్పల శ్రీను, ఐతు శివ, బంధం రామకృష్ణ, చిడగు మణికంఠ, యవకులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

150 గోమాతలకు ఆహార సేవ

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని కాకినాడ ఇంద్రపాలెం గోశాలలో చేయూత చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు డా. ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో 150 గోమాతలకు ప్రత్యేక ఆహార సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. 'గోసేవే గోవింద సేవ' అనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోమాతలకు బెండకాయలు, సొరకాయలు, అరటి పండ్లు, ఆకు కూరలు తదితర పోషకాహార పదార్థాలను అందజేశారు. సమాజంలో జీవకారుణ్య భావనను పెంపొందించేందుకు గోమాతల సంరక్షణకు, పర్యావరణ పరిరక్షణకూ ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే చంటి

ఏలూరు, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని కోరగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అక్టోబర్ 2 నాటికి అర్హులందరికీ సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఏలూరు, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): స్థానిక చాటపర్రు రోడ్డులో గల భాష్యం స్కూలులో శ్రీ కృష్ణజన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. ఉదయం శ్రీకృష్ణుడు, గోపిక వేషధారులై విద్యార్థులు అందరినీ అలరించారు. పూజా కార్యక్రమం ముగిసిన అనంతరం చిన్నారులు నృత్యాలు చేస్తూ శ్రీకృష్ణుని నామాన్ని, గొప్పదనాన్ని స్మరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం చిన్నారులు ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కె.కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు చిలిపి చేష్టలను, అందులో ఉన్న అంతర్యాలను వివరించారు. ధర్మాన్ని కాపాడి, లోకానికి కర్మయోగాన్ని బోధించిన శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని, ప్రజలందరికీ శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గ్రామస్తులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భగవాన్ శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థలు జిల్లా అధికారి ఏ.శివన్నారాయణ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కె.కిరణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

లాన్ టెన్నిస్‌లో బాపట్ల సీఐ రాంబాబు విజయం

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో సింగిల్స్ ట్రోఫీ కైవసం

బాపట్ల, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ – 2026 రాష్ట్రస్థాయి పోటీల్లో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ సత్తా చాటింది. సెప్టెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆర్. రాంబాబు లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి ప్రతిష్టాత్మక ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్‌ను సీఐ రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ రాంబాబును అభినందించి, ఆయన సాధించిన మెడల్‌తో ఘనంగా సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తొలిసారిగా నిర్వహించిన 1వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ – 2026లో బాపట్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు లాన్ టెన్నిస్ సింగిల్స్ విభాగంలో విజయం సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పోలీస్ విభాగాల నుంచి ఎస్ఐ, ఆర్ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు 20 మందికి పైగా ఈ విభాగంలో పోటీ పడ్డారని తెలిపారు. వారందరినీ అధిగమించి రాంబాబు విజేతగా నిలవడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణమని కొనియాడారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లోనూ పాల్గొని సత్తాచాటాలని ఎస్పీ ఆకాంక్షించారు. నిరంతరం విధులు నిర్వహిస్తూ ఒత్తిడి ఎదుర్కొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి క్రీడలు మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. విధి నిర్వహణతో పాటు ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వం, ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులతో హోరాహోరీగా సాగిన పోటీల్లో విజయం సాధించిన సీఐ రాంబాబును జిల్లా పోలీస్ అధికారులు అభినందించారు.

ఎపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా చదలవాడ ప్రతాప్, కార్యదర్శిగా కె.వి. సుబ్రహ్మణ్యం

ఏలూరు, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపీయూడబ్ల్యూజే) ఏలూరు నియోజకవర్గ సమావేశం శుక్రవారం ఏలూరు ఇండోర్ స్టేడియం సమీపంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఎస్.డి. జబీర్, కార్యదర్శి వై.వి. హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా చదలవాడ ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా కె.వి. సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎపీయూడబ్ల్యూజే ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర చిన్న పత్రికల అధ్యక్షుడు హుస్సేన్ ఖాన్, కార్యదర్శి కలిమి శ్రీ, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, సీనియర్ జర్నలిస్ట్ కె. బాలసౌరి, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి. నారాయణరావు, షేక్ షకీర్ బాబ్జీ, సిటీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కళ్యాణ్, కె. సోమశేఖర్, పిల్లి మిల్టన్ ప్రతాప్, ఎంవీవీ. సత్యనారాయణ, శ్రీనివాస్, గేరా సతీష్ కుమార్, దాసరి చందు, ఎర్ర జయదాసు, తోట వెంకటరావు, సన్నీ, రవికుమార్, సుధాకర్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ అధ్యక్షుడు: చదలవాడ ప్రతాప్, కార్యదర్శి: కె.వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారి: డి. దొరబాబు, ఉపాధ్యక్షుడు: శరత్ కుమార్, సహాయ కార్యదర్శులు: వి. మౌనిక, వినుకొండ బాబ్జి, కమిటీ సభ్యుడు: సోమేశ్వరరావు.

దుర్గమ్మకు స్వర్ణ కానుక

విజయవాడ, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కొలువై జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో స్వర్ణ కానుకలు సమర్పించారు. విజయవాడ బ్యాంక్ కాలనీకి చెందిన భక్తురాలు గుంటుపల్లి శ్రీ ప్రణవి అమ్మవారి మూలవిరాట్ అలంకరణ కోసం సుమారు 22.800 గ్రాముల బంగారు ఆభరణాలను కానుకగా సమర్పించారు. శుక్రవారం దేవస్థాన కార్యాలయానికి విచ్చేసిన శ్రీ ప్రణవి, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ సమక్షంలో స్వర్ణాభరణాలను ఆలయ అధికారులకు అందజేశారు. దేవస్థాన అధికారులు ఆలయ నిబంధనల ప్రకారం ఆభరణాలను స్వీకరించి దాతకు రశీదు అందజేశారు. అమ్మవారికి సమర్పించిన కానుకల్లో నవరత్నాలు, వజ్రాలు పొదిగిన బంగారు బొట్టు, అలాగే వజ్రాలు, ఎరుపు, పచ్చ రాళ్లు పొదిగిన బంగారు నత్తు ఉన్నాయి. అనంతరం దాతకు శ్రీ కనక దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. పాలక మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ దాతకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, అందజేశారు.

లేటరైట్ తవ్వకాలను అడ్డుకోవాలి

గిరిజనుల భూములను ధనవంతులకు ధారాదత్తం చేయొద్దు



విశాఖపట్నం, సెప్టెంబర్ 4 (తెలుగుప్రభ): గిరిజనుల జీవనాన్ని నాశనం చేసే లేటరైట్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని, అడవులు, కొండలు, గిరిజనుల భూములను ధనవంతులకు ధారాదత్తం చేయొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు సంతలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నాతవరం మండలం సుందరకోట పంచాయతీ పరిధిలోని కొత్త సిరిపురంలో జర్తా లక్ష్మణరావు పేరిట 121 హెక్టార్ల (సుమారు 302 ఎకరాల) విస్తీర్ణంలో 20 లక్షల టన్నుల లేటరైట్ తవ్వకాలకు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఈ నెల 9న ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణను గిరిజనులు, గ్రామాల ప్రజలు కచ్చితంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

ఎవరి కోసం ఈ తవ్వకాలు?

గిరిజనులు నివసించే కొండ ప్రాంతాల్లో లేటరైట్ తవ్వకాలు చేపడితే అసనగిరి, సిరిపురం, భమిడిక లొద్ది, ముంతమామిడిలొద్ది, తొర్రెడ తదితర గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని కోటేశ్వరరావు అన్నారు. వ్యవసాయం దెబ్బతినడంతో పాటు అడవులు, పోడు భూములు, జీడిమామిడి తోటలు, జలవనరులు ధ్వంసమవుతాయని పేర్కొన్నారు. భారీ యంత్రాలు, టిప్పర్ల రాకపోకలు పెరగడంతో దుమ్ము, ధూళి, శబ్ద కాలుష్యం తీవ్రతరమవుతుందని, గ్రామాలు, పాఠశాలలు, వ్యవసాయ భూములు, చెరువులు, వాగులు ప్రభావితమవుతాయని తెలిపారు. చారిత్రాత్మకమైన నాగుల కొండ, అల్లూరి గుహలు, సరుగుడు వాటర్‌ఫాల్స్ వంటి ప్రకృతి, చారిత్రక ప్రదేశాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరుడైన జర్తా లక్ష్మణరావుకు లేటరైట్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం చట్టవిరుద్ధమని ఆయన ఆరోపించారు. లేటరైట్ తవ్వకాల వల్ల వచ్చే లాభాలు మైనింగ్ మాఫియాకు, దుమ్ము, ధూళి, కాలుష్యం మాత్రం గిరిజనులకా? అని ప్రశ్నించారు. గిరిజనుల జీవనాధారాన్ని కాపాడేందుకు సీపీఎం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

9న ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకించాలి

సుందరకోట, భమిడిక లొద్ది, సరుగుడు, తొర్రెడ, అసనగిరి, ముంతమామిడిలొద్ది, పాత సిరిపురం, కొత్త సిరిపురం తదితర గ్రామాల ప్రజలంతా ఈ నెల 9న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకించాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. లేటరైట్ తవ్వకాల వల్ల గ్రామాలు, అడవులు, వ్యవసాయం, జలవనరులు, ఆరోగ్యంపై కలిగే నష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఇ. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్, 27, బికెసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా (ఇ), ముంబాయి- 400051.
శాఖ: 7వ అంతస్తు, ప్లాట్ నెం.7, సెక్టార్-125, నోయిడా, ఉత్తర్‌ప్రదేశ్-201313
డిమాండ్ ప్రకటన SARFAESI ACT 2002లోని (సెక్షన్ -13(2)

ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత (లు) రుణం పొందిన రుణదాతల నుండి ఈ క్రింది తెలిపినట్లు కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్‌కు అసైన్ చేసినారు. వైఫల్యం దృష్ట్యా సదరు రుణమును ఎన్‌పిఏ వర్గీకరించినారు. ఇందుకు సంబంధించి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేయగా, అవి బట్వాడా కాలేదు. కావున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) క్రింద ప్రత్యామ్నాయ సేవలుగా ప్రచురించటమైనది.

రుణగ్రహీత(లు)/ రుణ ఖాతా నెం.	తనఖా ఆస్తి వివరము	లెండర్ పేరు, అసైన్‌మెంట్ తేది, డిమాండ్ తేది & మొత్తం
మహాలక్ష్మి వర్క్ షాప్ దొమ్మేటి పావని దొమ్మేటి సాయిబాబు ఖాతా: 519BLSFE618947	ఆంధ్రప్రదేశ్- 534275, పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం మండలం, లిఖితపూడి గ్రామంలో లిఖితపూడి గ్రామ పంచాయతీ ఏరియా పరిధిలో ఆర్.ఎస్.నెం. 195/2 లో డి.నెం. 3-83తో గల యావదాస్తి. తనఖాదారు పేరు: దొమ్మేటి సాయిబాబు	BFL (Aug-23), 29.08.2023 30.07.2026, రూ 21,31,627.39
అమృత ఫ్లవర్ స్టాల్ సలగల అమృతరావు సలగల సీయోనుకుమారి ఖాతా: 6R9BLSFS529989	ఐటం నెం.1: ప్రకాశం జిల్లా, చీరాల ఉప జిల్లా, చీరాల టౌన్, టి.ఎస్.నెం. 525, పాత వార్డు నెం.6, కొత్త వార్డు నెం.22, బ్లాక్ నెం.9, సర్వే నెం. 298/10లో థామస్‌పేట, చీరాల వద్ద 56 చ.గ.ల విస్తీర్ణం గల సైట్ మరియు ఆర్‌సిసి డాబా ఇల్లు: డోర్ నెం. 22-2-13. సరిహద్దులు: తూర్పు: 'ఏ' షెడ్యూల్ 2వ ఐటంలో ఉమ్మడి నడక దారి 21.03 అ.లు; దక్షిణం: సర్వార్ బజార్ 23.06 అ.లు; పడమర: డేటా జాన్ యొక్క ప్రహరీ గోడ 21.06 అ.లు; ఉత్తరం: సలగల డేవిడ్ ఆస్తి 23.06 అ.లు. ఐటం నెం.2: సరిహద్దులు తూర్పు నుండి దక్షిణం ఉమ్మడి బజార్, ఐటం తూర్పు: మిషనరీ యొక్క సైట్ : 85.0 అ.లు; దక్షిణం: సర్వార్ బజార్: 03.0 అ.లు; పడమర: 'ఏ', 'బి) మరియు 'సి' షెడ్యూల్ ఐటంలు 21.03 అ.లు. తూర్పు 85.0 అ.లు, ఉత్తరం: యెరిపల్లి జయరావు సైట్ 03.0 అ.లు. ఈ సరిహద్దుల పరిధులతో 28.33 చ.గ.లకు గాను 1/4వ ఉమ్మడి వాటా అనగా 7.08 చ.గ.ల ఉమ్మడి దారి హక్కులు. తనఖాదారు పేరు: సలగల అమృతరావు.	BFL (Aug-23), 29.08.2023 30.07.2026, రూ 12,44,724.81
సుబ్బారావు సీడ్ ఫామ్ నంబుల సుబ్బారావు లక్ష్మి నంబుల ఖాతా: 519BLS98748075	ఆంధ్రప్రదేశ్, 534281, పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు సబ్ రిజిస్ట్రీ మొగల్తూరు మండలం, కాళిపట్నం ఈస్ట్‌లో ఆర్.ఎస్.నెం. 339/9 ద్వారా కవర్ చేయబడి అసెస్‌మెంట్ నెం. 177, డి.నెం. 2-27 (పాత డి.నెం. 1-166) తో 242 చ.గ.ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: అకన లక్ష్మి భూమి, పడమర: కొప్పినేని వెంకటేశ్వరరావు భూమి, ఉత్తరం: దరఖాస్తుదారు సైట్. తనఖాదారు పేరు: నంబుల సుబ్బారావు తండ్రి హనుమంతరావు.	BFL (Aug-23), 29.08.2023 30.07.2026, రూ 5,06,153.65

కావున ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పైన తెల్పిన బకాయిలతోపాటు వర్తించు వడ్డీతో చెల్లించమని మిమ్ములను కోరడమైనది. విఫలమైనచో SARFAESI ACT క్రింద సెక్యూర్డ్ అస్తులపై అమలుపర్చుటకు బ్యాంక్ వారు ముందుకు సాగెదరు. నిర్దీత గడువు తేదీ లోగా సెక్యూర్డ్ ఆస్తులను సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు మీకు కలదు. బ్యాంక్ వారు ముందస్తు అనుమతి లేకుండా సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధములైన బదిలీ చేయుటకు మిమ్ములను నిషేధించినారు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 05.09.2026
కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

Omkara Assets Reconstruction Pvt. Ltd. OMKARA
నమోదిత కార్యాలయం: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ - 641607, ఫోన్ నెం: 04212221144, కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028, ఫోన్: 022-26544000/9323642445/9167490977

(అనుబంధం-IV-A) (రూల్ 8(6) & 9(1) నిబంధన చూడుడు) ఇ-వేలం తేది : 22.09.2026

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

నోటీసు ద్వారా ప్రత్యేకించి ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత (లు) మరియు సహ రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఈ క్రింది తెల్పిన స్థిర మరియు చరాస్తులను తనఖా / కుదువ పెట్టగా వాటిని మెస్సర్స్ డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 30-11-2023 ప్రకారం ది లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్ (ప్రస్తుత డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్) వారు ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత (లు) మరియు సహ రుణగ్రహీత (లు) లను **మెస్సర్స్ ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఒఎఆర్‌పిఎల్)**, కంపెనీల చట్టం 1956 క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన ఒక కంపెనీగా మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నమోదైన సెక్యూరిటైజేషన్ అండ్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా ఏర్పడి రిజిస్టర్డ్ కార్యాలయం 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 మరియు కార్పొరేట్ కార్యాలయం కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028 మరియు ఓంకార పిఎస్ 07/2023-24 (ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న వారికి ఈ క్రింది తెల్పిన రుణమును అసైన్ చేసినారు. తదుపరి సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ ఆస్తి (లు)లను భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ క్రింది తెల్పిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) ల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ చెందిన ఈ క్రింది తెల్పిన బకాయిలను వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన సదరు ఆస్తి (లు)లను అమ్మబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ఇతర వివరములు ఈ క్రింది తెలియజేసినారు.

డిమాండ్ నోటీస్ తేది: 11.09.2019	స్వాధీనత తేది: 12.11.2020		పెంపుదల విలువ:
రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు	రావలసిన బకాయిలు రూ.లలో		రూ.20,000/-
లక్ష్మీ మార్బుల్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్	31.08.2026 నాటికి రూ. 1,78,05,205/- (ఒక కోటి డెబ్బై ఎనిమిది లక్షల ఐదు వేల రెండు వందల ఐదు రూపాయలు మాత్రమే).		తనిఖీ తేది & సమయం:
	రిజర్వు ధర: రూ.1305000/-	ఇఎండి: రూ.130500/-	16-09-2026

ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, రాజమండ్రి రూరల్, హుకుంపేట పంచాయతీ, చైతన్య నగర్, ఆర్.ఎస్. 38/1, ఎ.14-17 సెంట్ల ఈశాన్య వైపు 800 చ.అ.ల విస్తీర్ణంలో నిర్మించిన విజేత అపార్ట్‌మెంట్స్‌లోని 2వ అంతస్తులో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్ నెం. ఎస్-3 యావదాస్తి. కె. వాసు బాబు తండ్రి అప్పయ్య పేరున కలిగి ఉంది. ఐటం నెం.-1: ఫ్లాట్ నెం.19లో 205.5 చ.గ.లు మరియు ఐటం నెం.2: ఫ్లాట్ నెం.21లో 203.65 చ.గ.ల మొత్తం 2 ఐటమ్స్‌లో కలిపి 409.15 గజాల విస్తీర్ణం కలిగి ఉంది.

ఆస్తి వివరణ	రిజర్వు ధర / ఇఎండి / తనిఖీ తేది & సమయం
ఆస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా, పాల్చర్ల, దివాన్ చెరువు, గ్రామ పంచాయతీ గ్రామంలోని ఆర్.ఎస్.నెం. 507/1 ఆమోదిత లేఅవుట్ ప్రకారం, 342 చ.గ.ల విస్తీర్ణం గల ఫ్లాట్ నెం.17 లో అవిభాజ్య, అసుచిత, ఉమ్మడి 1/10వ వంతు వాటా అనగా 34.22 చ.గ.ల విస్తీర్ణంతో హిల్ కాలనీ, సర్వే నెం. 507/2, డినెం. 4-339/13, పిఆర్ నెం. 73/5 తో నవ్య సాయి రెసిడెన్సీలోని 3వ అంతస్తులో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం. సి-3 యావదాస్తి. విస్తీర్ణం 850 చ.అ.లు. కె.వాసు బాబు తండ్రి అప్పయ్య పేరున కలిగి ఉంది.	రిజర్వు ధర: రూ.1387000/- ఇఎండి: రూ.138700/- తనిఖీ తేది & సమయం: 16-09-2026

ఇఎండి చెల్లింపు & బిడ్ ఫారం దాఖలుకు ఆఖరు తేది: 21-09-2026న సా. 6.00 గం.ల వరకు
వేలం తేది: 22-09-2026 | సమయం: మ.03.00 - సా.05.00

షరతులు & నిబంధనలు: 1. వేలం ఒఎఆర్‌పిఎల్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ ఆర్య ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్" ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకాల యొక్క షరతులు మరియు నిబంధనలు కలిగి ఉన్న ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్ www.auctionbazaar.com లో లభిస్తుంది. సేల్స్ సపోర్టు ల్యాండ్‌లైన్ నెం. / మొబైల్ నెం. 8370969696, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి contact@auctionbazaar.com/support@auctionbazaar.com, సంబంధిత వ్యక్తి : శ్రీమతి ఎం. కిరణ్మయి, మొబైల్ నెం. 7997043999, ఇ-మెయిల్- kiran@auctionbazaar.com. **2.** బయానా దాఖలు చేసి లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలు ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలగు వాటిలో సహాయం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు సపోర్టు ల్యాండ్‌లైన్ నెం. / మొబైల్ నెం. 8370969696, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి contact@auctionbazaar.com/support@auctionbazaar.com, సంబంధిత వ్యక్తి : శ్రీమతి ఎం. కిరణ్మయి, మొబైల్ నెం. 7997043999, ఇ-మెయిల్- kiran@auctionbazaar.com. **3.** ఆస్తికి సంబంధించిన విచారణ కోసం లేదా ఆస్తి షెడ్యూల్ తనిఖీ కోసం ఆసక్తి గల వారు సంబంధిత అధీకృత అధికారి- **శ్రీ షకీల్ నిపాని, మొబైల్ నెం.- +91-9167490977, ఇ-మెయిల్: shakil.nipani@omkaraarc.com** లేదా పై చిరునామాలో పని రోజులలో ఆఫీస్ వేళలలో సంప్రదించవచ్చును. **4.** అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మేరకు పై పట్టికలో తెల్పిన విధంగా మినహా ఏదేని ఆస్తిపై ఎటువంటి తెలిసిన రుణభారములు లేవు. **5.** బిడ్లు దాఖలు చేసే పాటదారులందరూ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు చదువుకొని అర్థం చేసుకుని వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. తదుపరి సంబంధిత పార్టీ వ్యాపార లావాదేవీల నిబంధనల ప్రకారం ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్‌రప్సీ కోడ్, 2016లోని సెక్షన్ 29ఎ స్ఫూర్తికి అనుగుణంగా పాల్గొన్నారని కూడా భావించబడును. కాగోరు పాటదారులు ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్‌రప్సీ కోడ్ 2016 సెక్షన్ 29ఎ క్రింద బిడ్‌తో పాటు డిక్లరేషన్ పాటించి ఇవ్వవలసి ఉంటుంది. అలా చేయని సందర్భంలో చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. **అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు హామీ గల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా http://omkaraarc.com/auction.php లో ఇవ్వబడిన లింక్‌ను రిఫర్ చేయవలెను.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకం కోసం చట్టబద్ధమైన ప్రకటన. వ్యయాలు మరియు ఖర్చులతో పాటు పైన తెల్పిన నిజంగా రావలసిన బకాయిలు చెల్లిస్తూ తాము కోరుకుంటూ ఆస్తులు విడిపించుకొమని సలహాతో పైన తెల్పిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలం ద్వారా అమ్మకం నిర్వహించుట గురించి వారికి తెలియజేస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూల్ 8(6) & 9(1) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల క్రింద పైన తెల్పిన రుణ ఖాతా యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు కు ముప్పై (15) రోజుల తప్పనిసరి నోటీసుగా కూడా ఈ నోటీసు ఉంటుంది. చెల్లింపు చేయని సందర్భంలో ఆస్తి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002లోని రూల్ 8(5) క్రింద నిర్ణయించిన విధంగా ఏ పద్ధతి ద్వారా నైనా విక్రయించే విచక్షణ అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కలిగి ఉంటుంది.

ప్రదేశం: తూర్పు గోదావరి | సం/- అధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 05-09-2026 (ఓంకార పిఎస్ 07/2023-24 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నారు)

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) లోని రూల్ 3(1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) లోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) లోని రూల్ 3 తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఐఐఎఫ్ ఎల్ హెచ్ఎఫ్ఎల్) (గతంలో ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క అధీకృత అధికారి, ఆ చట్టంలోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసులను జారీ చేశారు, రుణగ్రహీత(లు) వారికి జారీ చేయబడిన సంబంధిత డిమాండ్ నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని కోరారు. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు, ఇక్కడ సూచించిన మొత్తాలను, డిమాండ్ నోటీసు తేదీ(ల) నుండి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీతో కలిపి చెల్లించమని రుణగ్రహీత(లు) కు మరోసారి నోటీసు ఇవ్వబడింది. రుణగ్రహీతల వివరాలు, డిమాండ్ నోటీసు తేదీ నాటికి చెల్లించాల్సిన మొత్తం మరియు రుణ మొత్తం తిరిగి చెల్లించడానికి అందించే భద్రత ఈ క్రింది విధంగా ఉన్నాయి:

రుణగ్రహీత(లు)/ గ్యారంటార్(లు) పేరు	డిమాండ్ ప్రకటన తేది & మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ
శ్రీ రమేష్ యాదవ్ బొట్టా శ్రీమతి విద్యావతి బొట్టా (ప్రాస్పెక్ట్ నం.741740)	04–ఆగస్టు–2026, రూ. 10,34,692.46/– (పది లక్షల ముప్పై నాలుగు వేల ఆరువందల తొంబై రెండు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)	పాత సర్వే నం. 1971, కొత్త సర్వే నం. 1972 (భాగం), బి బ్లాక్-బి6లోని మూడవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం. బి–6–301 డాక్యుమెంట్ ప్రకారం బి–6–301, కానీ ప్లాన్ ప్రకారం బి బ్లాక్-బి6లోని రెండవ అంతస్తు; వార్డు నం. 1, బ్లాక్ నం. 1, జీవీఎమ్ రాజు నగర్ సమీపంలో, కొత్తవలస, వసంత్ విహార్, విశాఖపట్నం వసంత్ విహార్ లేఅవుట్ సమీపంలో, పిన్ కోడ్: 535183, ఆంధ్రప్రదేశ్, భారతదేశంలోని యావదాస్తి. ఆస్తి వైశాల్యం (చదరపు అడుగులలో): 640. సరిహద్దులు: ఉత్తరం – టైటిల్ డాక్యుమెంట్స్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం, దక్షిణం – టైటిల్ డాక్యుమెంట్స్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం, తూర్పు – టైటిల్ డాక్యుమెంట్స్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం, పడమర – టైటిల్ డాక్యుమెంట్స్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం.
శ్రీ చింతల వెంకటేష్ శ్రీ మంగరాజు చింతల శ్రీమతి చింతల లక్ష్మీవెంకటేష్ బిల్డింగ్ పనులు (ప్రాస్పెక్ట్ నం.IL10333337)	11–ఆగస్టు–2026, రూ.9,36,282/– (తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)	ఇ.నెం. 64–13–6, సర్వే నం. 61/2 (భాగం), కాకినాడ పట్టణం, కాకినాడ అర్బన్ మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 533004లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): 552. సరిహద్దులు: ఉత్తరం – నాగిరెడ్డి సత్యవతి ఇల్లు, ఖాళీ స్థలం, దక్షిణం – రోడ్డు, తూర్పు – సురేష్‌కు విక్రయించిన ఆస్తి, పడమర – మంగరాజు ఆస్తి.
శ్రీమతి రాజ లక్ష్మిబంకపల్లి శ్రీ రెయ్యిరామారావు కాంతి క్లినిక్ (ప్రాస్పెక్ట్ నం.IL10343500)	13–ఆగస్టు–2026, రూ. 21,19,380.16/– (ఇరవై ఒక లక్షల పందొమ్మిది వేల మూడు వందల ఎనభై రూపాయలు, పదహారుపైసలు మాత్రమే)	ఫ్లాట్ నం. 202, 1వ అంతస్తు, సి–బ్లాక్, ఫ్లాట్ నం.1, బాలాజీ ఎన్‌క్లేవ్, టౌన్ సర్వే నం. 635, కంటోన్మెంట్, బొగ్గులదిబ్బ, విజయనగరం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం, 535001లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: విస్తీర్ణంఆస్తి విస్తీర్ణం: 1100. సరిహద్దులు – ఉత్తరం: టైటిల్ డాక్యుమెంట్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం, దక్షిణం: టైటిల్ డాక్యుమెంట్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం, తూర్పు: టైటిల్ డాక్యుమెంట్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం, పడమర: టైటిల్ డాక్యుమెంట్ మరియు సాంకేతిక నివేదిక ప్రకారం.
శ్రీమతి వరలక్ష్మినందపరపు శ్రీ ఎస్.పెద్దసత్తిబాబు లక్ష్మి కిరాణా షాప్ (ప్రాస్పెక్ట్ నంబర్ IL10374159)	11–ఆగస్టు–2026, రూ. 1,40,7569/– (రూపాయలు పద్నాలుగు లక్షల ఏడువేల ఐదు వందల అరవై తొమ్మిది మాత్రమే)	ఇ.నెం. 2–67, అసెస్మెంట్ నం. 267, సర్వేనం. 41–1, చింతలూరు గ్రామం, ప్రత్తిపాడు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఏపీ 533432లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: ఆస్తి విస్తీర్ణం: 2318 హద్దులు: ఉత్తరం: ఎస్. యేసుబాబు ఇల్లు, దక్షిణం: ఖాళీ స్థలం మరియు ఎస్. ఎర్రయ్య, తూర్పురోడ్డు, పడమర: రేలంగి సత్తిబాబు ఇల్లు
శ్రీమతి శ్రీలక్ష్మి కింతడ శ్రీ రాంబాబు కింతడ శ్రీ సూర్య గోల్డ్ వర్క్స్ (శ్రీ సూర్య జిరాక్స్, బుక్స్ మరియు స్టేషనరీ (ప్రాస్పెక్ట్ నం. IL10505128)	11–ఆగస్టు–2026, రూ. 16,06,726/– (పదహారు లక్షల ఆరు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)	ఫ్లాట్ నం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీనివాస రెసిడెన్సీ, సర్వే నం. 135/1, 143/1, 144/1,2, 148, 149, 150/11 నుండి 10 వరకు, 151/1,2,3, విజయనగరం గ్రామం, అయ్యప్ప నగర్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 535001లోని యావదాస్తి. ఆస్తి వైశాల్యం (చదరపు అడుగులలో): 1085. సరిహద్దులు: ఉత్తరం – ఖాళీ స్థలం, దక్షిణం – కారిడార్, లిఫ్ట్, మెట్లు, తూర్పు – ఖాళీ స్థలం, పడమర – ఖాళీ స్థలం.
శ్రీ అప్పారావు యమలపల్లి శ్రీమతి యమలపల్లి దమయంతి (ప్రాస్పెక్ట్ నం. IL10858196)	13–ఆగస్టు–2026, రూ. 31,32,950/– (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ఏభై మాత్రమే)	ఫ్లాట్ నం. 403, మూడవ అంతస్తు, శ్రీ కమల ఎన్‌క్లేవ్స్, సర్వే నం. 177/2, 7, 8 (భాగం), ఫ్లాట్ నం. 14 (భాగం), 15 (భాగం), 16 (భాగం), సత్యనారాయణ కాలనీ, కనపాక మధుర అయ్యన్నపేట గ్రామం, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 535003లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: బిల్టప్ ఏరియా, కార్పెట్ ఏరియా; విస్తీర్ణం: 1185.00, 1007.00; సరిహద్దులు: ఉత్తరం: 6 అడుగుల వెడల్పు గల కారిడార్, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఫ్లాట్ నం. 404, పడమరఖాళీ స్థలం.
శ్రీ శేఖరం గోటూరి, శ్రీమతి గోటూరి శ్రీవల్లిక, (ప్రాస్పెక్ట్ నం. IL10485009, IL10173996)	11/08/2026, రూ.11,41,410/– (పదకొండు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల పది రూపాయలు మాత్రమే) – IL10173996 కోసం. రూ.3,84,582/–(మూడు లక్షల ఎనభై నాలుగు వేల ఐదువందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) – IL10485009 కోసం.	ఇంటి నం. 3–49 సమీపంలో, సర్వే నం. 250–6, దొరసానిపాడు గ్రామం, ద్వారకాతిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 534426లోని యావదాస్తి. విస్తీర్ణం (చదరపు అడుగులలో): 1307. సరిహద్దులు: ఉత్తరం: ఎల్. సువర్ణ బాయి ఆస్తి, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఎం. యేసుఆస్తి, పడమర: కె. ప్రసాద్ ఆస్తి.

మరిన్ని వివరాల కోసం దయచేసి బ్రాంచ్ ఆఫీసులోని అధీకృత అధికారిని సంప్రదించండి: ఇ.నె. 9–9–11, 1వ అంతస్తు, బ్యాంక్ స్ట్రీట్, అరండల్‌పేట్, నర్సరావుపేట/ఇ.నెం.6611, బాలాజీ నగర్, తంగెళ్లముడి, కందిరికగూడెం సెంటర్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఏపీ 534005/ ఇ.నెం.37–1–175/8/2,1వ అంతస్తు, ఎదురుగా: కొంజేటిపెట్రోల్ బంక్, కర్నూల్ రోడ్, ఒంగోల్–523001/కిబెదర్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం 6–1–1/6, మెర్ సూపర్ మార్కెట్ పక్కన, బాలాజీ రోడ్, తుని –533401/ సాయి ప్రేమ్ సెంటర్, 4వ అంతస్తు, ద్వారకానగర్ 3వ లేన్, విశాఖపట్నం –530016 లేదా కార్పొరేట్ ఆఫీస్: ప్లాట్ నెం.98, ఫేజ్–IV, ఉద్యోగ్‌విహార్, గుర్గావ్, హర్యానా

ప్రదేశం:గుంటూరు, తేది:01.09.2026 | సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున